114) తోడి

ప॥ ఇంతే యింతే యింకా నెంత చూచినా । చింతల జిగురు లెక్కి చేగ దేరినట్లు ॥

చ॥ వుల్లములో నెంచ నెంచ నుద్యోగములే పెక్కు । పొల్లకట్టు వంచ దంచ బోగులైనట్లు ।
బల్లిదుని హరినాత్మ భావించుటొకటే । ముల్లు ముంట దీసి సుఖమున నుండినట్లు ॥

చ॥ ఆనిన సంసారమున నలయికలే పెక్కు । చానిపి జవి వేడితే జప్పనైనట్టు ।
పూని హరి జేతులారా బూజించు టొకటే । నూనె గొలిచి కుంచము నుసికిలినట్లు ॥

చ॥ వెనక దలచుకొంటే విజ్ఞానములే పెక్కు । తిన దిన వేమెల్లా దీపైనట్టు ।
చనవై శ్రీవేంకటేశు శరణనుటొక్కటే । పని వడి చెఱకున బండు వండినట్లు ॥